# కొత్త

గంటి రమాదేవి

ఎమ్యూజ్ మెంట్ పార్క్ తడికల ఆడిటోరియంలో డ్యాన్సు ప్రోగ్రాము జరుగుతోంది.

మొత్తం ఎనిమిది మంది వయస్సులో వున్న ఆడపిల్లలు, బ్యాక్ గ్రౌండ్‌లో కర్ణకఠోరంగా పాడుతున్న పాటకు గెంతు తున్నారు. అది డ్యాన్సు—

ఎత్తవే పిల్లా — తెరచాప

పడవే పోవాలే — జాయిగా—

పదినిమిషాల తర్వాత పాడుతున్న మొగ గొంతు ఆగి పోయింది..... ఇంచు మించు అంతే కర్ణ కఠోరంగా వున్న ఆడ గొంతు కీచు పాట మొదలయింది... రంగ స్థలం మీద ఎనిమిది మంది గెంతులు మొదలెట్టారు.

"వాలు చూసుకో — మావా..... మావా..... వీలు చేసుకో... " అంటూ...

ప్రోగ్రాం పూర్తయింది ... ... ... నవ్వుకుంటూ కొందరు —

దొంగ చూపులు చూసుకుంటూ కొందరు బయట పడ్డారు...

నవ్వుకుంటూ బయటికి వచ్చిన వాళ్లలో శివరావు ఒకడు. దొంగ చూపులు చ్యూసుకుంటూ బయటకు వచ్చిన వాళ్ళలో శివరావు స్నేహితుడు సుందరం ఒకడు.

"సభ్యత లేకుండా ఆశ్లీలంగా ఎగరడానికి సిగ్గు లేదూ ఆడ పిల్లలకు... " సుందరం అన్నాడు శివరావుతో...

"ఒసోస్? ఎందుకు పై మాటలు.. నే చూశా నువ్వెంత లీనమై పోయావో ప్రోగ్రాంలో... ముఖ్యంగా మధ్యవున్న పిల్ల మీద నుంచి నీ కళ్ళు కదలలేదు..." అని సుందరంతో దొరికి పోయానన్న భావం కనపడగానే, "ఇందులో సిగ్గుపడేందు కేముంది... పట్నాలలో 'కేబరే' అని ఇంత కన్నా బాగుంటుంది.." అని శివరావు శృంగారంలో తనకున్న అనుభవాలు ఏకరవు పెట్టాడు.

"స్త్రీలలో అనేక జాతులు... పద్మిని, హస్తిని, చిత్తిని, జాకో... ఆడుతున్న అమ్మాయిలలో మధ్యగా వున్న అమ్మాయి, మోకాళ్ళవరకు ఎఱ్ఱి పరికిణీ... గుండ్రటి ముఖం... పసుపు రంగు ఛాయ ... అది పద్మిని...

చెప్పకు పోతున్న మిత్రుడ్ని ఆపి, సుందరం అడిగాడు; "ఇవన్నీ నీ కెలా తెలుసు!.."

సుందరం కేసి గర్వంగా చూసి అన్నాడు శివరావు..

"ఒక్క చూపు చాలు.. ఏ జాతి స్త్రీయో చెప్పేస్తాను. ఒక్కమాట చాలు... నే కోరుకున్నది. నా వెంట పడాల్సిందే... .. బెజవాడలో తంగం అనే అరవ పిల్ల... భలే బాగుంటుందిలే ... దాన్ని పట్టాలని ప్లాన్ వేసి...



సాధించాను... ... గుంటూరులో కనకలక్ష్మి అని గజ్జెల గుఱ్ఱింలా వుండేది... పొగరు మీద వుండేది... నా ఒక్క చూపు... అంతే పిల్లయి పోయింది.. వెంకటగిరిలో చండీరాణి అని వుండేది... ఆది అంతే... ఓసారి పలకరించాను... ఓ పట్టాన వదల్దే... పాలకొల్లులో.... పావనలక్ష్మి అంతే... పావన లక్ష్మి పెళ్ళి నిశ్చయమయింది... రెండు రోజులలో పెళ్ళనగా నన్ను చూసింది. ఒక్క చూపు.. నా చూపు లేసర్‌బీమ్ అనుకో.. అంతే పెళ్ళి వద్దూ, పిండాకూడు వద్దని నాతో వచ్చేస్తానని పేచీ... టంగుటూరులో మేరీ జోసఫ్ సరోజినీ... విక్టోరియా రాణిలా వుండేది... నా లేజర్‌బీమ్ చూపు కు, నా మేగ్నటిక్ మాటకు నిలవ లేక పోయింది... ఇలా చెప్పకుంటూ పోతే ఎంతో మంది... ఇంకో రహస్యం.. పెళ్ళయిన వాళ్ళు కూడా... నా కౌంట్ ఎంతో తెలుసా... తొంభై తొమ్మిది... "

ఆశ్చర్యంతో, అసూయతోను శివరావు మాటలు వింటున్నాడు సుందరం... ఒక్కతెకూడా తనకేసి చూడదు... మాట్లాడదు...రివటలా సన్నగా వుండే శివరావు... ఏ ప్రత్యేకతా లేని శివరావు ఎలా చేస్తున్నాడు.

ఇదంతా... ప్రాధేయ పూర్వకంగా అడిగాడు సుందరం..

"గురూ? నాకు కూడా చెప్పవూ... ఎలా చేస్తున్నావ్?"

సుందరం మాటలకు చిన్నగా నవ్వి, అన్నాడు శివరావు.

"తెలివి కాదు స్త్రీకి కావల్సింది... అందం అంత కంటే కాదు.. ... ముఖ్యంగా మగాడిలో ఒక్క లక్షణం తప్పకుండా వుండాలి .. అది వుంటే నీ పంట పండినట్లే..."

"అది ఏమిటి!" ఆతృతగా అడిగాడు సుందరం..

"కళ్ళ క్రింద నలుపు చారలు..."

* * *

భోజనం చేసి మళ్ళీ బయటకు వెడుతూ వుంటే, ఎక్కడికి అని అడిగాడు సుందరం..

"ఇవాళ నూరవ సుందరి నా స్వంతం కాబోతోంది.. గ్రూప్ డాన్సర్‌లో మధ్యగా వున్నదాని నా లేజర్ బీమ్ చూపు పడింది.. ఒక్కసారి మాట్లాడానంటే ఖాయంగా నాకు చిక్కినట్టే.."

**సుందరం మాటలకు చిన్నగా నవ్వి అన్నాడు శివరావు. "తెలివి కాదు స్త్రీకి కావల్సింది... అందం అంతకంటే కాదు... ముఖ్యంగా మగాడిలో ఒక్క లక్షణం తప్పకుండా వుండాలి... అది వుంటే నీ పంట పండినట్లే..."**

"అంత ఖచ్చితంగా వున్నావ్.. నీకు ముందే తెలుసా..."

"ఆ విషయంలో నువ్వింకా బచ్చావి. నీ కళ్ళ కింద నల్ల చారలుంటే నీకు తెలిసేది... ... ఒక్క చూపు ... .. దాంతో అది అవుట్ ... ఒక మాట ... అది నా వడిలో ఖత్... మరి వస్తా.... కళ్ళ కింద నల్లచారలు వున్నాయో చూసుకో.." వ్యంగంగా అంటూ బయటకు వెళ్ళాడు శివ రావు.

* * *



గ్రూపు డాన్సర్, శివరావుకు దొరుకుతుందా! కంపెనీ మేనేజరు చెప్పుచేతలలో వుంటారు వాళ్ళు... శివరావును తన్ని పంపించరు కదా! కళ్ళ క్రింద నల్ల చారలకు అంత ప్రభావం వుంటుందా! శివరావు లేజర్ బీమ్ కళ్ళు గ్రూప్ డాన్సరు పద్మినిని వశం చేసుకుంటాయా?

సుందరం ఆలోచనలు పూర్తికాక ముందే తిరిగి వచ్చాడు శివరావు. నిరాశగా కనుపించాడు. దెబ్బలు తిన్న లక్షణాలు కనుపిస్తాయేమోనని ఆశగా చూశాడు సుందరం.. లేవు...

"తిరిగి వచ్చేశావేం..శివరావూ!..నీ నూరో సుందరి ఉత్సవం పూర్తయినట్టు లేదే.." అడిగాడు సుందరం..

నిట్టూర్చి అన్నాడు శివరావు

"ఎక్కడో పొరబాటు జరిగింది గురూ..."

"ఆ అమ్మాయి వప్పుకో లేదా!"..

"ఉహూ..."

"కంపెనీ మేనేజరు, పనివాళ్ళు కొడతామన్నారా!..., ..."

"లేదు..."

"గ్రూప్ డాన్సర్లు అక్కడ లేరా!"

"ఉన్నారు..."

"మరి..."

శివరావు చెప్పిన మాటలు తుపాకీ తూటాలా సుందరం చెవిని తాకాయి....

"గ్రూప్ డాన్సు చేసిన వాళ్ళు ఆడవాళ్ళు కాదు... ఆడవాళ్ళలా మేకప్ చేసుకున్న మగవాళ్ళు.." ✱